తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
30 మార్చి 2025
పేజీలు : 8

Follow :

## ప్రజలందరికీ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

### మాజీ మంత్రి,ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రజలందరికీ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన శు భాకాంక్షలను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వావసునామ సంవత్సరంలో అంతా మంచే జరగాలని ఆకాంక్షించారు.ప్రజలందరి జీవితాల్లో సరికొత్త ఆశలు చిగురించాలని అన్నారు.ఈ విశ్వావసు నామ సంవత్సరం లోనైనా పాలకులకు ప్రజలపై విశ్వాసం పెరగాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ఇకముందు పంటలు మంచిగా పండాలని పేర్కొన్నారు.రైతులతో పాటు అన్ని రంగాల ప్రజలు అభివృద్ధిలో ముందుకు సాగాలని అన్నారు.పండుగను ప్రజలంతా ఐక్యతలో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.

## కాంగ్రెస్ అణగారిన వర్గాల పార్టీ

- ◆రాజ్యాంగాన్ని,దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉంది
- ◆మతతత్వంతో బిజెపి పాగా వేయాలని చూస్తుంది
- ◆ఎమ్మెల్సీ,డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్



**నల్గొండ బ్యూరో,మార్చి29,జనం సాక్షి** కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర సన్నాక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన

మిగతా7లో

## ప్రజలందరూ ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలి

### ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, మార్చి 29 (జనంసాక్షి) :** తెలుగు సవంత్సరాది ఉగాది పండుగను దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ వైభవంగా, సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆకాంక్షించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని కోరుకున్నారన్నారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆయురోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని అక్షాంక్షించారు. రాష్ట్రం సర్వతో ముఖి సుబిక్షంగా ఉండాలని, గ్రామాలు, పట్టణాలు సంతోషంగా కళకళలాడాలని, తెలుగు సంస్కృతీ సంప్రదాయలు కలకాలం వర్ధిలాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసినందున నిరుద్యోగులకు ఈ ఏడాది ఉద్యోగ నామ సంవత్సరం కావాలన్నారు. నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా ఉగాది పండగను జరుపుకోవాలన్నారు. కొత్త సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని అభిలషించారు. శ్రీ విశ్వావసు సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులు బాగుండాలని, సకలవృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్ లను పంపిణీ చేసిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా 210 మంది లబ్ధిదారులకు ఆయా మండల, గ్రామ, వార్డు నాయకుల సమక్షంలో అందజేశారు.



## స్వతంత్రం అంటే పాలకులు మారడం కాదు, పాలించే విధానం మారాలి

- ✧భారత మాత కడుపున ఉదయించిన కిరణమే కామ్రేడ్ భగత్ సింగ్
- ✧సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్
- ✧పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్
- ✧పివైఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ

7లో




## అన్ని మతాల్లో ఐక్యతను పెంచిన ఘనత కేసీఆర్ దే

### మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** అన్ని మతాల్లో ఐక్యతను పెంచిన ఘనత మాజీ సిఎం కేసీఆర్ దే అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరులకు స్వయంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.సంప్రదాయ పద్దతిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలకు ప్రత్యేక విందులు మొదలైంది తెలంగాణాలోనే అని అన్నారు.ఉద్యమ సమయంలోనే ఇఫ్తార్ ను ప్రారంభించుకున్నామని పేర్కొన్నారు. స్వరాష్టం సాధించుకున్నాక అధికారికంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ ఇటువంటి సంస్కృతి కొనసాగాలని ఆకాంక్షించారు.మాజీ సీఎం కేసీఆర్ ముందుచూపుతో ఎన్నో అద్భుతాలు సృష్టించారని అన్నారు.అన్ని మతాల పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుందామని అన్నారు.పెద్దఎత్తున తరలివచ్చిన ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలిపారు.





# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య

**పి.ఏ.పల్లి,మార్చి 29 (జనంసాక్షి)** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు వచ్చాయని పేదలకు సంక్షేమ పథకాలు లభించాయని తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పి.ఏ.పల్లి మండలం అంగడిపేట రోడ్డు వద్ద తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి పార్టీలోకి స్వంతగుటికి చేరిన ఏలేటి నరసింహ తెలుగుదేశం పార్టీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం అందించడం,మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం,జనత వస్త్రాలు, పక్కాభవనాలు అందించి పేదల గుండెల్లో తెలుగుదేశం పార్టీ నిలిచిపోయిందన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాలను అసెంబ్లీకి, పార్లమెంటుకు పంపిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీదేనని అన్నారు.తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కూడా నేటి పాలకులు అమలు చేస్తున్నారంటే తెలుగుదేశం ఏ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టిన దీర్ఘకాలికంగా ఉండే విధంగా పాలన కొనసాగించారన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సీత సీతారాములు యాదవ్, పిట్టల జీడయ్య,దోసపాటి ధనుంజన్, టీఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్,వెంకటయ్య,కర్రు గోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని

# స్వయం ఉపాధి పొందాలి

**రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం**

**యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నోముల విష్ణు**



**రామన్నపేట, మార్చి 29 (జనంసాక్షి):** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నోముల విష్ణు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి నిరూపితమైందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు, కాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్ లు జత చేసి ఏప్రిల్ 5 వరకూ ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోవాలని యువతకు ఆయన సూచించారు.



# మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజ్

**గుర్రంపోడు మార్చి 29 (జనంసాక్షి)** గుర్రంపోడు మండలం ఆమలూర్ గ్రామ సమీపంలో మిషన్ భగీరథ పైపు లైన్ గత కొద్ది రోజులుగా లీకేజీ అయ్యి త్రాగు నీరు కాస్త మురుగు నీరుగా మారుతుంది. త్రాగునీటిని ఎంతో జాగ్రత్తగా సరఫరా చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. త్రాగునీరు కాస్త కలుషితం ఐతే ప్రజలకు ఆరోగ్యానికి పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపు లీకేజీని నియంత్రించి మంచి నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల శ్రీ క్రిష్ణవేణి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో కాన్వకేషన్ డే ను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ యు.కె.జి, అయిదవ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేట్ డిగ్రీ పట్టాలను పాఠశాల కరస్పాండెంట్ కట్టా వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు టి. దామోదర్ రెడ్డిలు బహుకరించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.

**జనంసాక్షి @ కొండమల్లేపల్లి.**

# ఐదేళ్లలో సంఘ అభివృద్ధి

**ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరావు**

**కోదాడ,జనంసాక్షి:** సభ్యులు రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని ఎర్రవరం పిఎసిఎస్ అధ్యక్షుడు నలజాల శ్రీనివాసరావు అన్నారు.శనివారం పిఎసిఎస్ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో గత సంవత్సరం ఆదాయ, వ్యయాలు, 2025-26 బడ్జెట్ చర్చించారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో సంఘం లాభాల బాటలో పయనించేందుకు ప్రతి సభ్యుడు కృషి చేశారని అన్నారు. రానున్న కాలంలో సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. పిఎసిఎస్ బ్యాంకులో ఉన్న లాకర్ ను సభ్యులు వినియోగించుకోవాలని, గోల్డ్ రుణాలను నిర్ణీత సమయంలో చెల్లించాలని సభ్యులకు సూచించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు సుభాష్ రెడ్డి, ఇంచార్జ్ కార్యదర్శి మౌలాలి, డైరెక్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# సీఎం సభను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి**

కోదాడ, జనంసాక్షి: హుజూర్ నగర్ లో నేడు జరగబోయే సీఎం సభను విజయవంతం చేయాలని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కోదాడలోని ఉత్తంకుమార్ రెడ్డి -పద్మావతి రెడ్డి నివాసంలో శనివారం జరిగిన అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆదివారం హుజూర్ నగర్ లో జరుగుతున్న సీఎం సభకు అన్ని గ్రామాల నుండి భారీ సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు తరలిరావాలని కోరారు.పేద ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం అందించే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి హాజరవుతున్న సందర్భంగా ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

## మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో అందజేత

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** పేద ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని రంజాన్ తోఫాను అందజేసినట్లు సూర్యాపేట మున్సిపాలిటీ 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రం విద్యానగర్ లో ముస్లిం కుటుంబాలకు తోపా పంపిణీ చేసి వారు మాట్లాడారు.పేద ముస్లిం ఇంట పండుగ వాతావరణ నింపేలా రంజాన్ తోపాను పంపిణీ చేశామని అన్నారు.నిత్యవసర సరుకులు,దుస్తులు, బియ్యం అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్టలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులు అవుతారని అన్నారు.క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని అన్నారు. మనిషిలోని చెడు భావాలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుడిపూడి వెంకటేశ్వర రావు, మిరియాల కృష్ణమూర్తి, మీలా వంశీ, మిరియాల శివకుమార్,బెజ్జగం ఫణి, మిట్టపల్లి రమేష్, నల్లపాటి రమేష్, మంచాల శ్రీనివాస్, బద్దం రాజిరెడ్డి, తాటిపర్తి మాధవరెడ్డి, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, బద్దం మధుకర్ రెడ్డి, ఉల్లి రామాచారి, కోసుల శ్రీనివాస్, జాకీర్ బాయ్, హబీబ్,లతీఫ్, బాబా, కుక్కడపు బిక్షం, ఇస్మాయిల్, సందీప్, అనిల్, వేణు, కార్తీక్, రసూల్, జావిద్, మేడిగ ఉమా, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో భర్త మృతి, భార్యకు తీవ్రగాయాలు



**నాగార్జునసాగర్,మార్చి 29 (జనంసాక్షి)**

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి భార్యకు తీవ్ర గాయాలైన ఘటన నాగార్జునసాగర్ దయ్యాల గండి వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి సాగర్ మండలం పిల్లిగుండ్ల తండా కు చెందిన బాబురావు తన భార్య అనిత బామ్మర్ది నరేష్ తో కలిసి నార్కెట్ పల్లి లోని కామినేని దావఖానకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా హైదరాబాదు నుండి మాచర్ల వైపు అతివేగంతో వెళ్తున్న (ఏ.పి 28ఏ.వై 5229) గల కారు దయ్యాల గండి వద్దకు రాగానే ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బాబురావు(28) కు తీవ్ర గాయలై అక్కడికి అక్కడే మృతి చెందగా భార్య అనిత (25) అతని భామర్ది నరేష్ (13)కు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాల పాలైన వీరిని స్థానికులు 108 సాయంతో స్థానిక కమలా నెహ్రూ దవాఖానాలో చేర్పించారు అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ దవాఖానకు తరలించడం జరిగింది.పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్దుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.కుడకుడ ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్దులకు సువెన్ ఫార్మా, అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన నోట్ పుస్తకాలు, పరీక్ష ఫ్యాడ్ ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.సువెన్ ఫార్మా, అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, పరీక్ష ప్యాడ్స్, షూస్, టై బెల్ట్ అందజేయడం హర్షణీయమని అన్నారు.కుడకుడలోని పేద విద్యార్దులు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. నేడు విద్య, వైద్యం ఖర్చులు పెరిగి మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో ఎటువంటి ఫీజుల సమస్యలు లేకుండా ఉత్తీర్ణత కలిగిన ఉపాధ్యాయులు భోధన అందిస్తున్నారని, కావున పేద మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు.కుడకుడ ప్రభుత్వ పాఠశాలలో గ్రౌండ్, టాయిలెట్ల నిర్మాణం చేయడానికి మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఇటీవల మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని కలిసినప్పుడు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ నిధులు కేటాయించాలని కోరడం జరిగిందన్నారు.సూర్యాపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎమ్మెల్సీ,ఎంపి నిధులతో అభివృద్ధి చేస్తామని చెప్పారు.అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేసే వంట గదిని ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, సునీల్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, సువెన్ ఫార్మా హెచ్ఆర్ హెడ్ వెంకటరమణ, పిఆర్ఓ సైదులు,రాంరెడ్డి, కాళిదాసు, పాఠశాల ఇంఛార్జ్ హెచ్ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలి



**ఆత్మకూర్ (యస్) మార్చి 29 (జనంసాక్షి)**

ఉమ్మడి కుటుంబం వ్యవస్థ చాలా గొప్పదని, నేడు చిన్న కుటుంబాలతో బంధుత్వాలు, మానవ విలువలు చిన్నాభిన్న అవుతున్నాయని, కనిపించి పెద్ద చేసిన తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో సక్రమంగా చూసుకోవాల్సిన బాధ్యత వారి సంతానం పై ఉన్నదని రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత భూపతి రాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేడి నరసమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు కృష్ణ విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పరీక్ష పేర్లను అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎన్నో కష్టాలు పడి పెంచి పెద్ద చేసి ఉన్నతులను చేసిన నేడు కొందరు వృద్ధాప్యంలో తమ తల్లిదండ్రులకు సక్రమంగా చూడకపోవడంతో వృద్ధాశ్రమాలకు వెళుతున్నారని, మేడి ఫౌండేషన్ ద్వారా నరసమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు ఫ్యాడ్లు, పెన్నులు, నోటి పుస్తకాలు అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు కుటుంబ విలువలను పాఠశాల స్థాయిలోనే నేర్చుకొని పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి,సీనియర్ జర్నలిస్ట్ జలగం మల్లేష్, కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## రైతుల సంక్షేమమే సొసైటీ లక్ష్యం

### అర్హత గల రైతులందరికీ పంట రుణాలు

### రైతులకు అందుబాటులో యూరియా, డీఏపీ

### గుడిపాటి సైదులు.. ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్




**తుంగతుర్తి మార్చి 29 (జనంసాక్షి)**

రైతుల సంక్షేమం కోసం రైతు సేవ సహకార సంఘం సొసైటీ కట్టుబడి ఉందని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం పాలకవర్గం, రైతుల సహకార మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాజన సభ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పాలకవర్గం రైతుల సహకారంతో సంఘం అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని, సెప్టెంబర్-24 నుంచి మార్చి-25 వరకు సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు రూ.8 కోట్ల 17 లక్షల లావాదేవీలు నిర్వహించడం జరిగిందని, రైతులకు రుణమాఫీ కింద రూ.5కోట్ల 30 లక్షలు మాఫీ చేయడం జరిగిందని, 246 మంది రైతులకు ఇంకా రుణమాఫీ జరగాల్సి ఉందని, సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు ఇప్పటివరకు 10వేల బస్తాల యూరియా అందజేయడం జరిగిందని, 596 బస్తాల యూరియా నిల్వ ఉన్నట్లు తెలిపారు. రైతులకు యూరియా, రుణమాఫీ, రుణాల విషయాల్లో ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేసిన సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మోడెం శ్రీలత, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎండీ.మజీద్, పెండెం యాదగిరి, కాకులారపు బిక్షం రెడ్డి, ఎనగందుల రామచంద్రు, ఈదప్ప, ఎడ్ల ఎల్లయ్య, రేగటి పూలమ్మ, రామనర్సమ్మ, సొసైటీ కార్యదర్శి వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

## టి.ఆర్.జి.ఎస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా రమావత్ మోహన్ నాయక్ నియామకం

**నాగార్జునసాగర్, మార్చి 29 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా రమావత్ మోహన్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ జవహర్ నాయక్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్ లు తెలిపారు.శుక్రవారంనాడు నాగార్జునసాగర్ విజయావిహార్ లో టి.ఆర్.జి.ఎస సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో మోహన్ నాయక్ ను ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నియామక పత్రలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ తండాలలో వైద్య సౌకర్యాలు లేక ఉపాధి లేక అనేక అవస్థలు పడుతున్నారని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన దృష్టి సారిస్తే తప్ప గిరిజనులు అభివృద్ధి కారని అన్నారు. అనంతరం పెద్దవూర మండలం ఉపాధ్యక్షులు గా రమావత్ కిరణ్ నాయక్, తిరుమలగిరి సాగర్ మండల సహాయ కార్యదర్శి జటావత్ వెంకట్రాం నాయక్, జటావత్ సర్దార్ నాయక్ ను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో టిఆర్జిఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మెగావత్ భాస్కర్ నాయక్, టిఆర్జిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ లాలూ నాయక్,



గౌరవ సలహాదారుడు జటావత్ రాములు నాయక్, నియోజకవర్గ మహిళా అధ్యక్షు రాలు సభావత్ గులాబీ, పెద్దవూర మం డల అధ్యక్షులు రమావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన రాజమండ్రి జట్టును అభినందించి శుభాకాంక్షలు తెలిపిన నేనావత్ కిషన్ నాయక్. వారివెంట సయ్యద్. హబీబ్, ఎండి. ఆసిఫ్, ఎస్. డి. సయ్యద్, ఎస్.డి. నదీమ్, షేక్ ఇలియాస్ ఎండి. గౌస్ తదితరులు ఉన్నారు.

జనంసాక్షి @ కొండమల్లేపల్లి.

## దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**రామన్నపేట, మార్చి 29 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన జోగుల రాజ మల్లయ్య ఇటీవల మృతి చెందారు. అతని దశదినకర్మ వారి నివాసంలో శనివారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై రాజ మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బాచుప్పల గ్రామంలో బొక్క పులమ్మ దశదినకర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, మెట్టు శ్రీనివాస్ రెడ్డి యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న సింగిల్ విండో డైరెక్టర్ మంగళపల్లి కొండల్ రెడ్డి నాయకులు మారోజు అనంత చారి, పులిపలుపుల వీరస్వామి, మిర్యాల మల్లేశం, మామిళ్ల అశోక్, గర్దాస్ విక్రమ్, బత్తిని మహేష్, మోటె నరేష్, ఎడ్ల రామచంద్ర రెడ్డి, ఆవుల సత్తయ్య, కడారి శివ, నాగరాజు, అశోక్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

### వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం వద్ద శనివారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ గుమ్మడివెల్లి శ్యాంసుందర్, రీజియన్ సెక్రటరీ యామ సంతోష్, క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, ట్రెజరర్ వెంపటి శబరీనాథ్, యూత్ క్లబ్ ట్రెజరర్ మైలవరపు సతీష్, ఐఈసిలు రవీందర్, తోట శ్యాంప్రసాద్ రుద్రంగి రవిశశి, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, డీజ మిట్టపల్లి రమేష్, చందా వెంకన్న, ఇమ్మడి రాజేందర్, చొక్కా రావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధిలో మహా మృత్యుంజయ హోమం



**కోదాడ,జనంసాక్షి:** తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి జాతీయ విభాగం అధ్యక్షులు బ్రహ్మశ్రీ రాజదేష్ పాండే గురుస్వామి సూచన మేరకు శనివారం మహా మృత్యుంజయ హోమం నిర్వహించారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి మాసము అమావాస్య తిథినాడు ఈ కార్యక్రమ నిర్వహిస్తామని,అప మృత్యు దోష నివారణ శాంతి సౌభాగ్య కోసం హోమం జరుపుతున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, సభ్యులు గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్ హోమంలో పాల్గొన్న దాతలు పాలిక నరసింహారావు -బండారుపల్లి వెంకటేశ్వరరావు, యాగ్నికులు జస్వంత్ శర్మ నందాచార్యులు పాల్గొన్నారు.



## చిన్న కోరు కొండి గ్రామ కార్యదర్శి పై విచారణ

**కల్లూరు మార్చి 29(జనంసాక్షి)** కల్లూరు మండల పరిధిలోనిచిన్న కోరుకొండి గ్రామ కార్యదర్శి విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించడం లేదని ఆ గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు .ఈ మేరకు జిల్లా కలెక్టర్ విచారణ జరపాలని ఎంపీడీవోను ఆదేశించడంతో ఎంపీడీవో దయగల చంద్రశేఖర్ ఎంపీఓ రంజిత్ కుమార్ శనివారం చిన్న కోరు కొండి పంచాయతీ కార్యాలయంలో విచారణ చేశారు. నివేదిక జిల్లా కలెక్టర్కు పంపనున్నట్లు వారు తెలిపారు.

## ఐటిఐ కాలేజీ కోసం స్థల పరిశీలన



**కల్లూరు మార్చి 29(జనం సాక్షి)** సత్తుపల్లి నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం ఐటిఐ కాలేజీ మంజూరు చేయడంతో కల్లూరు మండల పరిధిలోని పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపానగల ప్రభుత్వ స్థలాన్ని తహసిల్దార్ పులి సాంబశివుడు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది శనివారం పరిశీలించారు. అధికారుల ఆదేశాల మేరకు పరిశీలన చేసినట్లు తహసీల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆర్ఐ లు సుజాత, ఉమామహేశ్వరరావు, గ్రామ పుర ప్రముఖులు కీసర మోహన్ రెడ్డి,పరిమి భరత్, కొండపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని మించిన దైవం లేదు

### నారాయణ హైస్కూల్ లో ఘనంగా అమ్మకు వందనం కార్యక్రమం

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల నారాయణ హైస్కూల్ లో శనివారం అమ్మకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లులకు పాద పూజ చేశారు. అనంతరం ఏజీఎం రమేష్ రెడ్డి మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతంగా ఎదగాలని అన్నారు. తల్లులను గౌరవించడం, ప్రేమించడం మన ధర్మమని అన్నారు. బిడ్డలపై తల్లి ప్రేమ అపారమైనదని, ఆ ప్రేమకు ఎవరు సాటి రారని అన్నారు. సమాజంలో పిల్లలను ఉన్నతంగా తీర్చి దిద్దడంలో తల్లుల పాత్ర ప్రధానమైనదని అన్నారు. నేటి ఆధునిక యుగం లో విద్యార్థులకు అమ్మ గొప్పతనం, వారి నిస్వార్థమైన ప్రేమ, సేవలు, త్యాగం తెలియాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తమ పాఠశాలలో నైతిక విలువలతో కూడిన విద్యా బోధనను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పలత, శ్వేత, వైస్ ప్రిన్సిపాల్ వైష్ణవి,నాగరాజు, సుమన్, ఏవో రహీమోద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆయన ఆధ్వర్యంలో బీసీ పోరు గర్జన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన మేము ఎంతో మాకు అంత బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని, 50 సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తున్న ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని శాసనసభ లో బిల్లును పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ లో ఏప్రిల్ 2న జరిగే ఛలో ఢిల్లీ బిసి పోరుగర్జన సభను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందన్నారు. విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్ లో చేర్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలంతా పెద్ద ఎత్తున చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలివచ్చి బీసీ పోరు గర్జన సభను విజయవంతం చేసి,మన హక్కులను సాధించుకోవాలని కోరారు. బీసీ రిజర్వేషన్లు బీసీల సామాజిక హక్కు అని, మేమెంతో మాకు అంత వాటా రావాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు,బీసీ జిల్లా నాయకులు దాసరి వెంకన్న యాదవ్, యలగందుల సుదర్శన్, బండపల్లి శ్రీనివాస్ గౌడ్, కోడి లింగయ్య యాదవ్, బత్తుల దశరథ, పున్న వెంకన్న, దోరేపల్లి రవి, యలగందుల వెంకటేశ్వర్లు, శీలం శ్రీనివాస్, జక్కుల రామచంద్ర యాదవ్,బంటు నాగేందర్, గంగాధర జానకి రాములు, తాడూరి శ్రీనివాస్, తండు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# స్మార్ట్ కిడ్జ్ లో ఘనంగా రంజాన్ వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి):**
ముస్లింల పవిత్ర పర్వదినం ఈద్-ఉల్-ఫితర్ పర్వదిన వేడుకలను స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు వేడుకలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు మతసామరస్యాన్ని ప్రతిబింబిస్తూ ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. సేమ్యాలు, మిఠాయిలు పంచుతూ తమ ఆత్మీయ అనుబంధాన్ని చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ అన్ని పర్వదినాల విశిష్టతను విద్యార్థులకు తెలియచెప్పేందుకు ఈద్-ఉల్-ఫితర్ పర్వదిన వేడుకలను తమ పాఠశాలలో నిర్వహించామని తెలిపారు. మత సామరస్య ప్రాధాన్యత సమాజంలో ఎల్లప్పుడూ వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా 'ఉగాది' వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి) :**
స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో తెలుగు సంవత్సరాది (ఉగాది) వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో తెలుగు వారికి అత్యంత ప్రీతిపాత్రమైన తెలుగు సంవత్సరాది ఐన ఉగాది పండుగను విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి, మామిడి తోరణాలను తరగతి గదులకు అలంకరించి, నవ వసంతాన్ని స్వాగతిస్తూ షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని తమ స్నేహితులకు, ఉపాధ్యాయు లకు పంచుతూ శు భాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనందతన్మయత్వం చెందారు. చిరునవ్వులను చిందిస్తూ ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ ఉగాది పండుగను జరుపుకోవడం జరిగింది, పంచాంగ శ్రవణం ఎంతో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు గారు పాల్గొని మాట్లాడుతూ యుగానికి నాంది ఉగాది అంటూ ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పాడ్యమి నాడు ఎంతో భక్తిశ్రద్ధలతో తెలుగువారందరూ జరుపుకునే తొలి పండుగ అంటూ తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు ఆరు రుచుల కలయికతో ఉగాది పచ్చడి చేసి కుటుంబమంతా సేవించి, ఆ ఆరు రుచులను జీవితంలో వచ్చే కష్టసుఖాల కలయికగా




భావించి ఎలాంటి పరిస్థితులన్కెనా ఎదుర్కొగల వ్యక్తిత్వాన్ని అలవాటు చేసుకోవాలి అని తెలియజేసారు. షడ్రుచుల మాదిరిగా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, వినయం, ఆటలు, సంగీతం, కంప్యూటర్ విద్యల జ్ఞానాన్ని అందిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ఉన్నతమైన ప్రణాళికను నిర్వహిస్తున్నామంటూ మన పండుగలు మరియు సంస్కృతులను మనం తెలుసుకోవాలంటూ వివరిస్తూ అందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో డైరెక్టర్ కొండా కృష్ణవేణిగారు పాల్గొని, ప్రతి విద్యార్థికి తమ జీవితంలో జయాపజయాలు, కష్టసుఖాలు, మంచి చెడులు ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల సమ్మేళనం వలే ఉంటాయని పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాయకన్ గూడెం పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**కూసుమంచి, మార్చి ,29 ( జనంసాక్షి ) :**
వేసవిలో ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో మూడు జిల్లాలు నాలుగు మండలాల 11 గ్రామపంచాయతీలకు కూడలిగా ఉన్న నాయకున్ గడెం పంచాయతీ బస్టాండు కూడలి వద్ద రోజు వచ్చి, పోయే ప్రయాణికుల దృష్టిలో పెట్టుకొని నాయకన్ గూడెం పంచాయతీ కార్యదర్శి దామోదర్ ఆధ్వర్యంలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర మాజీ మండల పరిషత్ సభ్యుల రాష్ట్ర అధ్యక్షుడు నాయకన్ గూడెం మాజీ మండల పరిషత్ సభ్యులు కొమురవెల్లి ఆలింగా గోవిందరెడ్డి చే చలివేంద్ర ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు ఉచిత మంచినీటి (చలివేంద్రం ) అందించే ఉద్దేశంతో పంచాయతీ వారు ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి సౌకర్యాన్ని ప్రయాణికులందరూ ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దామోదర్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు కంచర్ల పవన్ కుమార్ రెడ్డి, నాయకన్ గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపూడి వీరన్న వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు, గ్రామ ప్రజలు, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం

### పసుపు జెండా ఎగురవేసిన తెలుగుదేశం, టిఎన్టియుసి

**బూర్గంపహాడ్ మార్చి 29 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ, ఐ టి సి అనుబంధ యూనియన్ టిఎన్టియుసి ఆధ్వర్యంలో అన్ని మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, మండల పార్టీ అధ్యక్షుడు తాళ్లూరి జగదీశ్వర్ రావు, జిల్లా నాయకులు గల్లా నాగభూషయ్, చావ మహేశ్వర్ రావు, మైనార్టీ నాయకులు అజీజ్, కంచేటి వెంకటేశ్వర్ రావు, కాకర్ల సత్యనారాయణ, తెలుగు యువత అధ్యక్షులు నెట్టెం భాస్కర్, ఐ టి సి అనుబంధ యూనియన్ టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కరి రాజేంద్ర ప్రసాద్, కార్యవర్గ సభ్యులు చావ రవి, బివి సుబ్బారావు, పిడుగు కొండల రావు, పోటు నరేష్ , కుందేటి శ్రీనివాస్, సాయి బాబు, టీడీపీ నాయకులు నరసింహారావు ఇతర తెలుగుదేశం నాయకులు, టి.ఎన్.టి.యుసి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**చంద్రుగొండ ,మార్చి 29( జనం సాక్షి):**
చంద్రుగొండ మండల కేంద్రంలోని టిడిపి దిమ్మె వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ ఆధ్వర్యంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ఆశయాలు సాధిస్తామని ఆంధ్ర సీఎం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి చాపలమడుగు వెంకటేశ్వర్లు ,జిల్లా టిడిపి అడుహక్ కమిటీ సభ్యులు కొదుమూరు సత్యనారాయణ, బెల్లంకొండ పరమేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు కిలారి ప్రసాదు, ఎన్ రామారావు, ఎన్ శ్రీనివాసరావు ,పి వేణు, నల్లమోతు జగదీష్, నారా బాబు ,రాంబాబు, మాజీ సర్పంచ్ సోమయ్య, కృష్ణార్జున ,సత్యనారాయణ ,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉగాదిని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు

### పరశురాం పరివార్, విశ్వహిందూ మహా సంఘ్ భారత్ ఆధ్వర్యంలో..

**బూర్గంపహాడ్ మార్చి 29 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో పరశురాం పరివార్, విశ్వహిందూ మహా సంఘ్ భారత్ ఇరువురి ఆధ్వర్యంలో ఉగాది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మంది మహిళలకు పైగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళల చేత అమ్మవారి కుంకుమార్చన, లలితా పారాయణ అనంతరం గోపూజ, బాల త్రిపుర సుందరి దేవి రూపంలో చిన్నారికి పాదపూజ, ఉగాది విశిష్టత, సనాతన ధర్మరక్షణ భవిష్యత్ కార్యాచరణ మీద ప్రసంగం చేశారు. అనంతరం మహిళలను గ్రూప్ లుగా ఏర్పాటు చేసి సనాతన ధర్మం, ఆధ్యాత్మికంగా కొన్ని ప్రశ్నలతో కూడిన క్విజ్ కాంపిటీషన్ ఏర్పాటు చేసి గెలిచిన వారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులను




అందజేశారు. కొత్త సంవత్సరం లో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అందరికీ ఆనందాన్ని ఇచ్చిందని భక్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో



విశ్వహిందూ మహాసంఘ్ భారత్ జాతీయ హిందూ ధర్మ ప్రచార ప్రకోష్ట్ వేదాంత గోవింద రామానుజాచార్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు సాయికిరణ్ శర్మ, ప్రధాన కార్యదర్శి కరకు ప్రసాద్, దయానంద దత్త స్వామి, జయప్రసాద్, బాలరామరాజు, జయ, భవాని, లక్ష్మి, ఇందు, సునీత, వంశీ, హనుమంతు, కళ్యాణ్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం అభినందనీయం

### ఆర్డీవో రాజేంద్ర గౌడ్

**కల్లూరు మార్చి 29 (జనంసాక్షి)**

నిరుపేద ముస్లిం కుటుంబాలు పవిత్ర రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలనే సంకల్పంతో పలువురు మిత్ర బృందం సహకారంతో జమాతే ఇస్లామీ హిందూ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేయడం అభినందనీయమని కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్ పేర్కొన్నారు. శనివారం జమాతే ఇస్లామీ హిందూ కల్లూరు మండల శాఖ ట్రస్ట్ నిర్వాహకులు సయ్యద్ అమిరుద్దీన్ ఆధ్వర్యంలో మిత్ర బృందం ఆర్థిక సహకారంతో కల్లూరు పట్టణంలోని పేద ముస్లింలకు 50 వేల రూపాయల విలువ కలిగిన14 రకాల నిత్యవసర వస్తువులతో కూడిన 100 రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో రాజేంద్ర గౌడ్ పాల్గొని రంజాన్ తోఫా కిట్లను నిరుపేద ముస్లింలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఆధ్యాత్మిక భావనతో ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం ప్రజలంతా సంతోషంగా ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవాలని , అల్లాహ్ దయతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మండల సదర్ సయ్యద్ అలీ ,మజీద్ కమిటీ సదర్ ఎండి హనీఫ్, ఎస్.కె మదర్ , ఎస్ డి జలాలుద్దీన్ ఎస్.కె కమ్లి ఎస్ డి ఇసాక్, ,ఎస్ కే సుభాని ఎస్కే మహబూబ్ ,ఖలీద్, మోసిన్ ఇంతియాజ్,హుస్సేన్ బేగ్ ,కమల్ పాషా తదితరులు పాల్గొన్నారు.




## దమ్మపేటలో పాస్టర్ల శాంతియుత ర్యాలీ

**దమ్మపేట మార్చి 29 (జనంసాక్షి):**

దమ్మపేట మండల పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం గురించి శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం యాక్సిడెంట్ నా! లేక హత్య! తెలియడం లేదని క్రైస్తవులపై దాడులు ఎక్కువయ్యాయని క్రైస్తవులు కూడా భారతీయులనని భారత దేశంలో పుట్టి రాజ్యాంగాన్ని గౌరవించి పెరిగినవారని అయినప్పటికీని క్రైస్తవులపై దాడులు రోజుకి పెరుగుతున్నాయి అనే ఉద్దేశంతో ఈ ర్యాలీ నిర్వహించామని తెలిపారు.ఈ ర్యాలీలో దమ్మపేట మండలం పాస్టర్ ఇశ్రాయేలు మాట్లాడుతూ పగడాల ప్రవీణ్ మరణం యాక్సిడెంట్ ఆ హత్య యదార్థంగా తెలియపరచాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు క్రైస్తవులకు అండగా ఉండాలని తెలియపరిచారు.అలాగే కొత్తగూడెం జిల్లా ఎన్సిసి సభ్యులు పాస్టర్ సరిహద్దుల సువర్ణ కుమార్,పాస్టర్ నిరీక్షణ రావు,పాస్టర్ దేవయ్య, పాస్టర్ టి జేమ్స్ మాట్లాడుతూ పగడాల ప్రవీణ్ మరణం హత్య జరిగినట్లు ఉన్నదని ఆ స్థలములో ఉన్నటువంటి పరిస్థితులను బట్టి అనుమానస్పదంగా ఉన్నది కనుక రెండు ప్రభుత్వాలు తగు న్యాయం చేయాలని తెలియపరిచారు.అశ్వరావుపేట నియోజకవర్గ ఎన్సిసి కమిటీ సభ్యులు పాస్టర్ దైవప్రసాద్ మాట్లాడుతూ అన్యాయం అయిపోయిన ప్రగడాల ప్రవీణ్ కుటుంబానికి న్యాయం జరిగించాలని తెలియపరిచారు.పాస్టర్ సరిహద్దుల సువర్ణ కుమార్ మాట్లాడుతూ ఈ ర్యాలీ ఎందుకని అంటే మాకు ప్రవీణ్ ప్రగడాలను చంపుతామని బెదిరించినారు కనుక ఆయన మరణం మీద క్రైస్తవులందరికీ అనుమానం ఉన్నది గనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,తెలంగాణ ప్రభుత్వం న్యాయబద్ధమైన చర్యలు తీసుకోవాలని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎల్కే ఏసు పాదం,పాస్టర్ ఆర్ పౌలు,పాస్టర్ సునీల్,పాస్టర్ డేవిడ్,పాస్టర్ విక్టర్,దమ్మపేట మండల పాస్టర్లు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో నేత్రపర్వంగా ఉగాది సంబురాలు





**ఖమ్మం, మార్చి 29, (జనంసాక్షి):**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం శ్రీ విశ్వా వసు నామ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలు నేత్రపర్వంగా నిర్వహించారు. సూర్య భగవానునికి పొంగలి నైవేద్యంగా సమర్పించి ప్రకృతి మాతకు విశేష పూజలు నిర్వహించారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని పాఠశాల విద్యార్థులు తయారుచేసి అందరికీ పంచారు. ప్రకృతి రమణీయత వెల్లివిరిసేలా అరటి ఆకులు, మామిడికాయలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ ప్రకృతిలో కొత్త చిగుళ్ళు పూసి రమణీయంగా ఉండడాన్ని బట్టి ప్రతి ఒక్కరి జీవితం లో గతకాలపు కష్టనష్టాలు తొలగిపోయి కొత్త ఆశలతో నూతన శకానికి ఆవిష్కరణ జరుగుతుందన్న విషయం ప్రకృతి మనకు తెలియజేస్తున్నదని తెలిపారు. ఉగాది పచ్చడి స్వీకరించడం ద్వారా జీవితంలోని అన్ని అనుభవాలను సమానంగా స్వీకరించాలన్న భావన ప్రతి ఒక్కరిని జాగృతం చేస్తున్నదని వివరించారు. పంచాంగ శ్రవణం ద్వారా రాబోయే రోజులలో సంభవించే నూతన ప్రక్రియలను సూచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## త్రివేణిలో ఘనంగా పంచాంగ శ్రవణము

**ఖమ్మం, (జనంసాక్షి):**

త్రివేణి పాఠశాలలో ఉగాది పండుగ సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయమే పాఠశాల ఆవరణలో పూజానంతరం పురోహితులు పంచాంగ శ్రవణం చేయించారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు ఉగాది పచ్చడి ప్రసాదంగా ఇచ్చారు ఈ సందర్భంగా పురోహితులు ఉగాది పండుగ యొక్క ప్రాశస్త్యం మరియు షడ్రుచులు ఏ విధంగా మానవ జీవితానికి ప్రతీకలుగా ఉంటాయి అనే అంశాలను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఉగాది పండుగ మన తెలుగు పండుగలలో మొదటిదని ఉగాది పచ్చడి స్వీకరించడం ద్వారా జీవితంలో వచ్చే అన్ని ఒడిదుడుకులను సానుకూల దృక్పథంతో స్వీకరించి ఉన్నత మానవులుగా ఎదగాలని విద్యార్థుల పట్ల ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ ఉగాది అందరి జీవితంలో అద్భుతమైన ఫలితాలను ఇవ్వాలని ఆకాంక్షించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి మన తెలుగుదనం వికసించేలా చూడముచ్చటగా పాటలు, నృత్యాలతో కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కల్లూరు లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ సంబరాలు


**కల్లూరు మార్చి 29(జనంసాక్షి)**

కల్లూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. కల్లూరు పట్టణం లోని టిడిపి దిమ్మ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టిడిపి జెండా ఆవిష్కరణ చేసి పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం, ప్రజల్లో నూతన రాజకీయ చైతన్యాన్ని కలిగించేందుకు స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల రంగారావు, జాస్తి శ్రీనివాసరావు, కట్టా గోపాలరావు, ధూప కుంట్ల మురళీకృష్ణ,, దేవల్ల ఏడుకొండలు, పొట్రు శ్రీనివాసరావు. ఎన్టీఆర్ అభిమానులు బొల్లం కృష్ణ, భద్రాచలం, అబ్దుల్ రెహమాన్, బొల్లం వెంకటేశ్వరరావు, షేక్ చిన్న బుడెన్, ఖమ్మంపాటి పుల్లారావు, ఇస్మాయిల్, రాచమల్ల నాగేశ్వరరావు, జినుగు దాసు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ

### ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందేలా పకడ్బందీగా చర్యలు

### ఖమ్మం రూరల్ తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్



**ఖమ్మం రూరల్, మార్చి 29 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పర్వదినం సందర్భంగా తెల్లరేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయనుందని ఖమ్మం రూరల్ తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ అన్నారు. శనివారం మండలంలో ఎంఎల్ఎస్ పాయింట్ గోడౌన్‌ను తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయనున్న సన్న బియ్యం ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందేలా పకడ్బందీగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే సన్న బియ్యం స్టాక్ గోడౌన్లకు చేరుకుందన్నారు. రేషన్‌డీలర్లు రిజిస్టర్ మెయింటెనెన్స్ చేస్తూ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. సన్న బియ్యం పంపిణీతో రేషన్ బియ్యం పక్కదారి పట్టే అవకాశం పూర్తిగా తగ్గినట్లేనని ఆయన పేర్కొన్నారు. రేషన్ డీలర్లు లబ్ధిదారులకు పంపిణీ చేసిన బియ్యం లిస్ట్ ను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో పొందు పరచాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డుల ప్రక్రియ కూడా త్వరలో ప్రారంభమవుతుందని లబ్ధిదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట ఆర్ఐ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

# స్వతంత్రం అంటే పాలకులు మారడం కాదు, పాలించే విధానం మారాలి

**భూదాన్ పోచంపల్లి, మార్చి 29 (జనంసాక్షి):** బ్రిటిష్ దోపిడీ లీడర్లకు వ్యతిరేకంగా పోరాడుతున్న కిషన్ సింగ్ కుటుంబంలో తన తాత తండ్రుల వారసత్వాన్ని నరనరాన పునికిపుచ్చుకున్న కామ్రేడ్ భగత్ సింగ్ అని సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, పీ వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్ లు అన్నారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సభలను మార్చి 23 నుండి 30వరకు జరపాలని ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం నాడు పోచంపల్లి పట్టణంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిపిన వర్ధంతి సభలో పగడాల శివ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా హాజరైన జనార్ధన్, కుమార్ లు మాట్లాడుతూ దేశ విముక్తి కోసం చిన్నతనం లోనే స్వతంత్రోద్యమ బాట బట్టి 23 ఏళ్లకె ఉరికొయ్యకు వేలాడాడనీ, స్వతంత్రం అంటే పాలకులు మారడం కాదు, పాలించే విధానం మారాలని, తెల్లదొరలు పోయి నల్ల దొరలు వచ్చినంత మాత్రాన స్వతంత్రం కాదనీ, ప్రజలకు నిజమైన స్వేచ్ఛా, సమానత్వం వచ్చిన రోజే స్వతంత్రమని, మనిషిని మనిషి దోపిడీ చేసే వ్యవస్థ అంతమవ్వాలని, భగత్ సింగ్ కలలు గన్న సమాజం వచ్చిన నాడే నిజమైన స్వతంత్రమని వారు అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ పౌరులపై ముఖ్యంగా ఆదివాసీలపై చేస్తున్న హత్యాకాండ ఆపరేషన్ కగార్ ని వెంటనే అపాలని, మతం పేరుతో ప్రజలను విభజించి దేశంలో హింసా వాతావరణాన్ని సృష్టిస్తున్నారని, డీలిమిటేషన్ పేరుతో దక్షిణ భారతదేశంపై దాడి చేస్తున్నారని, నియోజకవర్గాల పెంపులో దక్షిణాది మొత్తంలో పెరిగే స్థానాలు కేవలం ఉత్తరప్రదేశ్, బీహార్ లోనే పెరుగుతున్నాయని, తద్వారా నిధుల కేటాయింపులో కూడా దక్షిణాదికి అన్యాయం చేస్తుందని, బీజేపీ చేస్తున్న ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువతరం పోరాడాలని, రాష్ట్రంలో ఆరు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలం దాటివేస్తుందని, రాష్ట్రంలో యువ వికాసం పేరుతో ప్రవేశపెట్టిన పథకం పూర్తి లోపాలతో ఉందని, 10 ఏళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వకుండా ఇవాళ యువ వికాసం రావాలంటే రేషన్ కార్డులు రావాలని షరతులు పెడుతున్నారని, రాష్ట్రంలో అర్హత ఉన్న అందరికి ఈ పథకం ఇవ్వాలని, గడువు తేదీని పెంచాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ ఇచ్చిన స్ఫూర్తితో యువతరం పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎదురించి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వై. ఎల్. జిల్లా అధ్యక్షకార్యదర్శులు మారుజోడు సిద్దేశ్వర్, సాదుల శ్రీకాంత్, పి.డి.ఎస్.యూ. జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్, పోచంపల్లి పట్టణ నాయకులు పోతగాళ్ల నర్సింహులు, గోరుగంటి ముత్యాలు, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, కోశాధికారి శికిలం వెంకటేశ్, జిల్లా నాయకులు ఆకుల కృష్ణ, శికిలం కుమారస్వామి, ఇక్కిరి శ్రీనివాస్, కుండె బీరయ్య, నాగరాజు,వి.బాలరాజు,ఆర్.ఉదయ్, తలారి వెంకటేశ్, నర్సింగరావు, పగడాల సతీష్ గోరుగంటి నవీన్, కంసాని సతీష్, పోతగళ్ల ధనంజయ, కరగల బాల నరసింహ, కులను మోహన్ రెడ్డి, ముతాపురం కుమార, వంగూరి శంకరయ్య, నోముల నాగరాజు, గుండు దానయ్య, సురేష్, సత్తయ్య, ప్రసాద్ కుమార్, ప్రవీణ్, హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అణగారిన వర్గాల పార్టీ

మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్,సంవిధాన్ కార్యక్రమం తీసుకొచ్చారని తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడు అణగారిన వర్గాలకు రిజర్వేషన్,రాజకీయ ప్రాముఖ్యత కల్పించాడని అన్నారు.అంబేద్కర్ భారత రాజ్యాంగం తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగాన్ని,రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తుందని ఆరోపించారు.బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత జైశ్రీరామ్ నినాదంతో మతతత్వం పేరుతో బాగా వేయాలని చూస్తుందని విమర్శించారు.మోడీ,అమిత్ షా భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా గ్రామాలలో పాదయాత్ర నిర్వహించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తప్పనిసరిగా ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు.సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్,కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంజీవ్ ముదిరాజ్,నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూరి రమేష్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి,మాజీ ఎంపీపీ పోలగోని సత్యంతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**మర్రిగూడ, మార్చి 29 (జనంసాక్షి)**
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఇఫ్తార్ విందు మర్రిగూడ మండల కేంద్రంలోని గుమ్మకొండ ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు, ఉపవాసదీక్ష విరమణ అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు, ,ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నక్క శ్రీనివాస్, మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,డైరెక్టర్ జమ్ముల వెంకటేష్,డిప్యూటీ తాసిల్దార్ కే.చంద్రశేఖర్, ఆర్ఐ పాండురంగారెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, మైనార్టీ నాయకులు జబ్బార్, యూసుఫ్, ఇబ్రహీం, అబ్దుల్ రజాక్, ఖదీర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గుర్రంపోడు మండల ప్రజలకు విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి..

**గుర్రంపోడు:మార్చి 29(జనంసాక్షి)**



గుర్రంపోడు మండల ప్రజలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.శనివారం ఆయన గుర్రంపోడు మండల కేంద్రంలో మాట్లాడుతూ.. గుర్రంపోడు మండలంలోని రైతులు,వ్యాపారస్తులు,ప్రజలు అందరూ గడచిన విరోధి నామ సంవత్సర చేదు జ్ఞాపకాలను వదిలివేసి ప్రస్తుత విశ్వావసు నామ సంవత్సరంలోకి నూతన ఒరవడితో కొంగొత్త కోరికలతో, ఆశలతో అడుగిడి ఈ విశ్వావసు నామ సంవత్సరం పొడవున ఎలాంటి ఒడిదొడుకులు, వ్యయప్రయాసలు,ఆటంకాలు లేకుండా విజయవంతంగా వారి జీవన యానమును సుఖసంతోషాలతో పూర్తి చేయాలని,ఈరోజు నుండి ప్రారంభం అవుతున్న విశ్వావసు నామ సంవత్సరంలో సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండి రైతుల కళ్ళలో ఆనందం వెల్లివిరియాలని,వ్యాపారస్తులకు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా జరిగి వారు మంచి సంపదను పొందాలని, గుర్రంపోడు మండలంలోని ప్రజలు,రైతులు,వ్యాపారస్తులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తెలియజేశారు.



# గోండ్రియాలలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కోదాడ,జనంసాక్షి:**
టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గోండ్రియాల టిడిపి కార్యకర్తలు,అభిమానులు బస్టాండ్ సెంటర్ నందు గల ఎన్టీఆర్ విగ్రహాన్ని పూలమాలతో సత్కరించారు.అనంతరం టిడిపి అభిమానులంతా కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా టిడిపి అభిమానులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు కిలో బియ్యం రెండు రూపాయలకే అందించి నటువంటి ఘనత నందమూరి తారకరామారావుకే దక్కిందని తెలిపారు.అలాగే ప్రజలే నా దేవుళ్ళు సమాజమై నా దేవాలయం అని నమ్మిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ మాత్రమేనని కొని ఆడారు.ఈ కార్యక్రమంలో టిడిపి అభిమానులు కార్యకర్తలు గొండ్రియల టిడిపి యూత్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## ఎస్ఐ సంపత్ గౌడ్

**నాగార్జునసాగర్,మార్చి 29(జనంసాక్షి)**
నాగార్జునసాగర్ హిల్ కాలనీ ఈ1 టైప్ గృహాల వద్ద పౌర హక్కుల ది నోత్సవం సందర్భంగా శనివారం పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ పౌర హక్కుల అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిస్తే చట్టప్రకారం శిక్ష పడుతుందన్నారు. ఎక్కడైనా పౌర హక్కులకు భంగం వాటిల్లితే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. సమాజంలో వివక్ష లేకుండా ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని ఆయన కోరారు ఉన్నతాధికారుల. ఆదేశాల మేరకు ప్రతి నెలాఖరులో ఈ సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్ఐ దండు శ్రీనివాసరెడ్డి, వార్డ్ ఆఫీసర్ నిరంజన్ పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఆసరా ముఖ్యమంత్రి సహాయనిధి..

**కనగల్లు. మార్చి 29 (జనం సాక్షి)**
నిరుపేద కుటుంబాలకు ఆసరాగా ముఖ్యమంత్రి సహాయ నీది ఎంతో బాసటగా నిలుస్తుందని మాజీ సర్పంచ్ మెరుగు శివయ్య ఉన్నారు. అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స కోసం ఖర్చు చేసిన డబ్బులలో కొంతనైన ఆదుకోవడానికి సిఎంఆర్ఎఫ్ నిధి ఆ కుటుంబాలకు తోడుపాటు నిస్తుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో పొనుగోడు గ్రామానికి చెందిన కొంక ప్రమీల కు, 60 వేలు, జోగు లక్ష్మమ్మ 60 వేలు, చాడ నగేష్ కు 60 వేలు చెక్కులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహాయంతో మంజూరి చేయించగా అట్టి చెక్కులను శనివారం గ్రామంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పర్సనబోయిన రాజు, బండమీది పిచ్చయ్య , బండమీది వెంకన్న, కొంక ముత్తయ్య, రాములు, హనుమంతు శ్రీను, నారయ్య, తదితరులు పాల్గొన్నారు.



# విశ్వవిద్యాలయ అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ

## ఎంజియూ ఆకస్మిక పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ బ్యూరో,మార్చి29,జనం సాక్షి**
మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికి సర్వదా సిద్ధమని ఆకస్మిక పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పునరుద్ఘాటించారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల ను బడ్జెట్ గా మార్పునకు,కొత్త కోర్సుల ప్రవేశ పెట్టే ప్రణాళికలను అందించాలని సూచించారు. ఉత్తమ పరిశోధనలు జరగాలని,విశ్వవిద్యాలయ అభివృద్ధి కి మరిన్ని ప్రణాళికలతో ముందుకు రావాలని సూచించారు. నాణ్యమైన విద్యనందిస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్ట పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఐక్యూ ఏసి డైరెక్టర్ డా. మిర్యాల రమేష్,ఆడిట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి,ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి,ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె ప్రేమ్సాగర్, సుధారాణి,డా. మారం వెంకటరమణారెడ్డి,డా నీలకంఠం శేఖర్,తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడిగించాలి

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ



**పెన్ పహాడ్, మార్చి 29 (జనంసాక్షి) :**
రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడిగించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉగాది, రంజాన్ సెలవులతో పాటు ఆదివారం కావడం తో అనేకమంది యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవడం వలన క్యాస్ట్,ఇన్కమ్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో కంప్యూటర్ సాంకేతిక లోపం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కనుక రాజీవ్ యువ వికాసం పథకం ఆన్లైన్ చేసుకున్న యువతి యువకుల కొరకు ఏప్రిల్ 15వ తేదీ వరకు గడువు పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# బ్యూటిషన్ కోర్స్ నేర్చుకోండి..! స్వయం ఉపాధికి బాటలు వేయండి..!

### బ్యూటీషియన్ కోర్సుసర్టిఫికెట్లు అందజేసిన వీడిఎస్ సొసైటీ

### బాలికలు మహిళలు ఆత్మవిశ్వాసంతో ఏకాగ్రతతో పట్టుదలతో ఉండాలి

### వీడిఎస్ సేవలను సద్వియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి, మార్చి29 ( జనంసాక్షి ) :
మహిళలు బాలికలు నేటి పోటీ ప్రపంచంలో నిలబడాలంటే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని దానికి అనుగుణంగా ప్రతిక్షణం పరితపిస్తూ ముందుకు సాగితే ఎలాంటి విజయాలైన కూడా సాధించగలుగుతామని బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు గ్రహీత, వీడిఎస్ కోఆర్డినేటర్ లావుడి బాషా తెలిపారు. శనివారం పట్టణంలోని విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఈ ఎస్ ఎస్ వి వై వారి ఆర్థిక సహకారంతో ఉచిత బ్యూటిషన్ కోర్సు పూర్తి చేసుకున్న వారికి ట్రైనర్స్ దుర్గాదేవి, రవి, శాంతి, అలివేలుతో కలిసి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా లావుడి భాష మాట్లాడుతూ గ్రామీణ యువతులు మహిళలు, గృహిణిలు ఉద్యోగం రాలేదనే బెంగ లేకుండా కొద్ది రోజులపాటు బ్యూటిషన్ కోర్సుల్లో ఉచిత శిక్షణతో స్వయం ఉపాధి కల్పించవచ్చని అన్నారు. బాలికలు మహిళలు ఆత్మవిశ్వాసంతో ఏకాగ్రతతో పట్టుదలతో ఉండాలని అప్పుడే వారి భవిష్యత్తు బంగారు మయం అవుతుందని భయం వీడితే విజయం సొంతం అవుతుందని తెలిపారు. ఉచిత కుట్టు మిషన్





కేంద్రాలను, బ్యూటీషియన్ కోర్సులను, కంప్యూటర్ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గుర్రంపోడు మండల ప్రజలకు విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు

## గాలి రవికుమార్ గౌడ్



గుర్రంపోడు:మార్చి 29(జనంసాక్షి)
గుర్రంపోడు మండల ప్రజలకు మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ విశ్వావసు నామ ఉగాది శు భాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన గుర్రంపోడు మండల కేంద్రంలో మాట్లాడుతూ.. గుర్రంపోడు మండలంలోని రైతులు, వ్యాపారస్తులు,ప్రజలు అందరూ నూతన ఒరవడితో కొంగొత్త కోరికలతో, ఆశలతో అడుగిడి ఈ విశ్వావసు నామ సంవత్సరం పొడవున ఎలాంటి ఒడిదొడుకులు, వ్యయప్రయాసలు, ఆటంకాలు లేకుండా విజయవంతంగా వారి జీవన యానమును సుఖసంతోషాలతో పూర్తి చేయాలని,ఈరోజు నుండి ప్రారంభం అవుతున్న విశ్వావసు నామ సంవత్సరంలో సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండి రైతుల కళ్ళలో ఆనందం వెల్లివిరియాలని, వ్యాపారస్తులకు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా జరిగి వారు మంచి సంపదను పొందాలని, గుర్రంపోడు మండలంలోని ప్రజలు,రైతులు,వ్యాపారస్తులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, స్వాతంత్ర సమరయోధురాలు ముత్తినేని అనసూర్యమ్మ మృతి

## నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పెన్ పహాడ్ మర్చి 29 (జనంసాక్షి) :**
మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, స్వాతంత్ర సమరయోధురాలు ముత్తినేని అనసూర్యమ్మ (84) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలికి ముగ్గురు కుమారులు ముత్తినేని మట్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్తినేనిశ్రీనివాస్, ముత్తినేని భాస్కర్, ఇద్దరు కుమార్తెలు సుజాత వనజాత.లు ఉన్నారు. అనసూయమ్మ మృతదేహంపై. సూర్యాపేట మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ నివాళు లర్పించి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు సంతాపం తెలిపిన వారిలో మాజీ లిఫ్ట్ చైర్మన్ ధనియాకుల సత్యనారాయణ. మాజీ జెడ్పిటిసి పిన్నాని కోటేశ్వరరావు. బొలిశెట్టి మధు. ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు. ధనియాకుల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు...



# గ్రామంలో పౌర హక్కులను కాపాడాలి

### నారాయణ గూడెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

పెన్ పహాడ్ మార్చి 29 (జనం సాక్షి) :
పౌర హక్కులను కాపాడాలని తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్ అన్నారు. శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామంలో ఎస్సీ కాలనీలో పౌర హక్కుల పై అవగాహన కల్పించి మాట్లాడారు. గ్రామంలో ని స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం కలిగి ఉండాలని పౌరుల హక్కులకు భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని తెలిపారు. అంటరానితనం అమానుషత్వమని కులం పేరుతో ఎవరిని దూషించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ రంజిత్ రెడ్డి, గ్రామ పౌరులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే పండుగ రంజాన్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనగాం రోడ్డు వెళ్లే సమీపంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గాలో జరిగే ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల కోసం ఈద్గాకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూచనలు మేరకు ముస్లిం మత పెద్దల సలహాలతో రూట్ మ్యాప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ యొక్క రూట్ మ్యాప్ సూర్యాపేట పట్టణం నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్, పోస్ట్ ఆఫీస్, కోర్టు చౌరస్తా, ఎస్వీ కాలేజ్ గుండా ఈద్గాకు వెళ్లి ప్రార్థన అనంతరం అంజనాపురి కాలనీ నుండి తిరిగి వెళ్లాలని తెలిపారు. ఈద్గాకు వెళ్లే మార్గాలను,ఈద్గాను పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పలు సూచనలు చేశారు.

